# రామ చిలుకా!

మూణ్ణాళ్ళ బులుపులకు
మురిసేవు భ్రమసేవు
ముందుగతికానవే  చిలుకా!

ఆరు పటములలోన
హంసమేడల్లోన
ఆటలాడే రామ చిలుకా!

ఆటలేలా మనకు
పాటలేలా మనకు
మాటదెల్పా రామ చిలుకా!

తొమ్మిది వాకిళ్ళు
ఈ తోలుకోటకు
దిమ్మదిరుగూ  రామ చిలుకా!

తలుపుదీస్తేపిల్లి
పొంచివేస్తున్నాది
తప్పించుకో  రామ చిలుకా!